లీకేజీ నిందితులకు...

## పదేళ్ల జైలు.. కోటి జరిమానా

పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు.. అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్ 02




కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 23 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 79, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జగన్ ఇంటిపై రాళ్ల దాడి



పులివెందుల జూన్ 22 (నిఘా న్యూస్): జగన్ ఇంటివద్ద ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. జగన్ పులివెందులకు వచ్చారన్న సమాచారంతో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున జగన్ నివాసానికి చేరుకున్నారు. వారిని పోలీసులు సైతం కట్టడి మిగతా2లో..

# తెలంగాణ బిజెపిలో... గ్రూపుల లొల్లి

### కేంద్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల చుట్టూ తిరుగుతున్న బిజెపి అధ్యక్ష అభ్యర్థులు



- బిజెపి అధ్యక్ష పదవి రేసులో ఐదుగురు నేతలు
- అధ్యక్ష పదవిని ఎవరికి ఇవ్వద్దో అన్నది స్పష్టం చేసిన రాజా సింగ్
- రాజాసింగ్ వీడియోతో పార్టీలో కలకలం
- బండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్‌గా నాంపల్లి ఆఫీసుకు వచ్చిన రాజాసింగ్
- కిషన్ రెడ్డితో ఎమ్మెల్యే రాజాసింగ్ విభేదాలు..?
- సెల్యూట్ తెలంగాణ సభకు రాని రాజాసింగ్
- పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న రఘునందన్



హైదరాబాద్ జూన్ 22(నిఘా న్యూస్): బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢిల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 'పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళ్ల మిగతా2లో..

హైదరాబాద్ వస్తే...

## ఏ జబ్బు అయినా నయం అవుతుంది

### వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్

- శంషాబాద్ సమీపంలో సకల వసతులతో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- వార్షికోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 22(నిఘా న్యూస్): తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హెూదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం మిగతా2లో..

## ప్రజల వినతులకు తక్షణ పరిష్కారం

- రోడ్డుపైనే జనసేనాని ప్రజా దర్బార్
- అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు
- డిప్యూటి సిఎం పవన్ చొరవతో ప్రజల ఆనందం

గుంటూరు జూన్ 22(నిఘా న్యూస్): గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం వద్ద రోడ్డుపైనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. తాజాగా ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టడం అటు అసెంబ్లీ సమావేశాల్లోనూ ఆయన పాల్గొనడంతో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు జనసేన కార్యాలయానికి బారులు తీరుతున్నారు. జనసేన కార్యాలయానికి అప్పుడే వచ్చిన డిప్యూటీ సీఎం.. కారు నుంచి దిగి రోడ్డుపైనే కుర్చీలు వేయించి వారితో మాట్లాడారు. సమస్యలు విన్న మిగతా2లో..



## అమరావతి నిర్మాణానికి వైద్య విద్యార్థి విరాళం

- పొలం అమ్మి 25 లక్షలు అందించిన వైష్ణవి
- పోలవరానికి మరో లక్ష విరాళం అందచేత
- అమరావతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ చంద్రబాబు ఆదేశాలు

02



## సింగరేణి ప్రైవేటీకరణ ఖాయం

- తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం
- బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం
- కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలన్న కెటిఆర్



హైదరాబాద్ జూన్ 22(నిఘా న్యూస్): కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం మిగతా2లో..



## వైసిపి కార్యాలయం కూల్చివేత

- కూల్చివేతపై జగన్ మండిపాటు
- కూల్చిన ప్రాంతాన్ని పరిశీలించిన అంబటి

గుంటూరు జూన్ 22(నిఘా న్యూస్): తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం కూల్చివేత ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు. తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారని మిగతా2లో..

కేటీఆర్ వ్యాఖ్యలపై...

## జాలి పడుతున్నాను

- సింగరేణిని మధ్య పెట్టి లబ్ది పొందిన బిఆర్ఎస్
- సింగరేణికి అండగా ఉంటాను
- అనవసరంగా విమర్శలు చేస్తే సహించం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ జూన్ 22(నిఘా న్యూస్): కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన విరీడియాతో మాట్లాడారు. 'సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు.న సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా మిగతా2లో..

## జీఎస్టీ సమావేశంలో భట్టి ప్రతిపాదనలు



- కేంద్రం పన్నుల వాటా సవరించాలి
- సర్ చార్జీలు, సెస్‌లపై 10 శాతం మించి ఉండొద్దు
- వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి
- నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క

02

## అసెంబ్లీ సమావేశానికి వైసీపీ దూరం

- ముగిసిన ఏపి అసెంబ్లీ సమావేశాలు
- రెండోరోజు స్పీకర్‌గా అయ్యన్న ఎంపిక
- మంత్రి లోకేశ్‌తో కేంద్రమంత్రి రామ్మోహన్ భేటీ




అమరావతి జూన్ 22(నిఘా న్యూస్): రెండ్రోజులపాటు జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన 16వ శాసనసభ సమావేశాలు ముగిశాయి. తొలి రోజు సీఎం చంద్రబాబు మిగతా2లో..

## వైసిపి నేతలు పారిపోయారు

- ప్రజలు వేసిన శిక్ష వారికి సరిపోయింది
- ఇక మనం వెంటపడాల్సిన పనిలేదు
- చిన్నా భిన్నమైన ఏపీని సరిదిద్దాల్సిన అవసరం ఉంది
- స్పీకర్‌గా అయ్యన్న ఎంపికతో సభకు హుందాతనం
- స్పీకర్‌ను అభినందిస్తూ చంద్రబాబు ప్రసంగం

అమరావతి జూన్ 22(నిఘా న్యూస్): ఎపి శాసనభ సమావేశాలు రెండోరోజు శనివారం స్పీకర్ ఎన్నికతో ప్రారంభం అయ్యాయి. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడి ఎన్నికను సభ్యులు అభినందించారు. ఆయన స్పీకర్‌గా ఇక సభను హుందాగా నడిపించాలని, గౌరవసభ ముందుకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు తొలుత మాట్లాడుతూ... అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్న పాత్రుడు ఒకరని అన్నారు. స్పీకర్‌గా అయ్యన్న మిగతా2లో..



## అసెంబ్లీ సమావేశానికి వైసీపీ దూరం

(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సహా ఇతర ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. రెండో రోజు స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏపీ సభాధ్యక్షులుగా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. కాగా రెండో రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు దూరంగా ఉన్నారు. ఇకపోతే శనివారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏపీ అసెంబ్లీకి విచ్చేశారు. అసెంబ్లీ లాబీలో ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కలిశారు. టీడీపీ యువనేతలు ఇరువురు ఆత్మీయ ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కాసేపు మాట్లాడుకున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ విమానాశ్రయాలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని లోకేష్ ఆరా తీశారు. పెండిరగ్ విమానాశ్రయాలను రెండేళ్ల లోపు పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు బదులిచ్చారు. వీల్కైనంత త్వరగా పూర్తి చేయాలని రామ్మోహన్ నాయుడిని లోకేష్ కోరారు.

## వైసిపి కార్యాలయం కూల్చివేత

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'చంద్రబాబు నాయుడు ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తి కావొచ్చిన కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయి. ఎన్నికల తర్వాత చోటు చేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు.. ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారు. ఇదిలావుంటే తాడేపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం కూల్చివేతపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఆయన శనివారం ఉదయం కూల్చివేత స్థలాన్ని సందర్శించి విరిడియాతో మాట్లాడారు. 'నిర్మాణంలో ఉన్న కట్టడాన్ని 2 గంటల్లో నేలమట్టం చేశారు. ఇది వైఎస్సార్‌సీపీ ఆఫీసు నిర్మాణం కోసం నిర్మించాం. కేబినెట్ ఆమోదం పొందాకే స్థలాన్ని తీసుకున్నాం. గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో కూడా పార్టీ ఆఫీసు కోసం స్థలం కేటాయించింది. కక్ష సాధింపుతో కూల్చివేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండిరచాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన పరిపాన చేస్తున్న చంద్రబాబు మాటలేవి. కక్షసాధింపుతో వైఎస్సార్‌సీపీ భవనాన్ని కూల్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కూల్చివేత చట్టబద్ధంగా జరగలేదు' అని అంబటి అన్నారు.కూల్చిన పార్టీ ఆఫీసు వద్దకు వైఎస్సార్‌సీపీ నేతలు చేరుకున్నారు. సీతానగరం భవన ప్రాంతాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు పరిశీలించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలపై... జాలి పడుతున్నాను

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రైగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హావిరీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్టాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సవిరీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ. 2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ వోర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలని కిషన్‌రెడ్డి అన్నారు.

## ప్రజల వినతులకు తక్షణ పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

పవన్ కల్యాణ్.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హావిరీ ఇచ్చారు. అర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు తమ సమస్యలు చెప్పుకొని వాటిని తీర్చాలని కోరగా.. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి కాల పరిమితి నిర్ణయించి ఆలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుపైనే ప్రజాదర్బార్ నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఓ బాలిక మిస్సింగ్ కేసులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అని ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందారు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకి ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్‌కు పంపించారు.

## జగన్ ఇంటిపై రాళ్ల దాడి

(మొదటిపేజీ తరువాయి)

చేయలేకపోయారు. అయితే ఇదే సమయంలో కొందరు జగన్ ఇంటిపై రాళ్లతో దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఊహించని పరిణామంతో పార్టీ శ్రేణులు సైతం షాక్ అయ్యారు.

# తెలంగాణ బిజెపిలో... గ్రూపుల లొల్లి

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్ గా నాంపల్లి ఆఫీసుకు వచ్చి ప్రెస్ విరీట్లు పెట్టిన రాజాసింగ్ ఇప్పుడు ఆఫీసు రావడం లేదు. గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ కు పార్టీ ఫ్లోర్ లీడర్ పదవిని ఇస్తారనే చర్చకూడా సాగింది. అయితే రకరకాల కారణాలతో కాంగ్రెస్ నుంచి




బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఫ్లోర్ లీడర్ పోస్టు అప్పగించారు. దీంతో ఆయన అలక బూనారని తెలుస్తోంది. తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ ఎంపీగా అభ్యర్థిగా కొంపెల్ల మాధవీలతను ప్రకటించిన నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల సన్మానం కోసం నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ సభకు కూడా రాజాసింగ్ హాజరు కాలేదు. మరుసటి రోజు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ఎలా ఉండాలో చెప్పారు. ఈ వీడియో సందేశం చూసిన వారికి ఎవరిని నియమించవద్దో డైరెక్టుగానే చెప్పినట్టు అర్థమవుతోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్నదెవరు ఎవరు పరోక్షంగా రాజాసింగ్ తో చెప్పించారనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఐదుగురు నేతలున్నారు. ఎవరిక వారుగా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. రాజాసింగ్ కామెంట్ చేసినట్టు చూసుకుంటే వీరిలో ఈటల రాజేందర్ వామపక్ష భావాలున్న నాయకుడు. బీఆర్ఎస్ లో కొనసాగి బీజేపీలోకి మారారు. డీకే అరుణ గతంలో కాంగ్రెస్ లో మంత్రిగానే విధులు నిర్వర్తించారు. రఘునందన్ రావు కూడా గతంలో బీఆర్ఎస్ లో చాలా కాలంపాటు పనిచేశారు. కేసీఆర్ కు సన్నిహితుడిగా కూడా కొనసాగారు. ఇక మిగిలింది రాంచందర్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్ వీల్లిద్దరిలో రాంచందర్ రావు పూర్తి ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన లీడర్. మొదటి నుంచి బీజేపీలోనే కొనసాగుతున్నారు. మరో నాయకుడు ధర్మపురి అర్విండ్ ఆయన రాజకీయ జీవితం బీజేపీలోనే ప్రారంభమైంది. రాజాసింగ్ చెప్పిన రెండో స్వభావం దూకుడు అరవింద్ కు ఉంది. రాజాసింగ్ పరోక్షంగా అర్వింద్ కు మద్దతు ఇచ్చారా, లేదా రాంచందర్ రావును సపోర్ట్ చేస్తున్నారా అన్న చర్చ నడుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా దేశం, ధర్మం పట్ల అవగాహన ఉన్నవారిని నియమించాలని రాజాసింగ్ కోరారు. పార్టీలో అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అధ్యక్షుడి ఎంపిక జరగాలని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలంటూ ఓ వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమంటూనే దూకుడుగా వ్యవహరించే వ్యక్తికే పగ్గాలు అప్పగించాలనే మరో సూచన చేశారు.

# వైసిపి నేతలు పారిపోయారు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఏడు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. ఏ పదవి ఇచ్చినా వన్నె తెచ్చారని పేర్కొన్నారు. 66 ఏళ్ల వయసు ఉన్నా అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే. నీతి, నిజాయతీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేశారు. గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయనపై



అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేశారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం. మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలి. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందని బాబు అన్నారు. ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బ తీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు. నా కుటుంబం గురించి ఇష్టానుసారం మాట్లాడారు. మైకు ఇవ్వకుండా చేసి అవమానపరిచారు. సీఎంగానే అసెంబ్లీకి వస్తానని ఆరోజే గట్టిగా చెప్పా. కౌరవ సభకు రాను.. గౌరవ సభకే వస్తానని స్పష్టం చేశా. రాష్ట్రంలోని ఆడపడుచులను అవమానిం చారు. సోషల్‌విరీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టారు. ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవసభకు పంపారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలి. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి. తెలుగు గడ్డ రుణం తీర్చుకోవాలనేదే నా కోరికని అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం హోదాలో చంద్రబాబు తొలిసారి శనివారం ప్రసంగించా రు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అని ప్రశంసల జల్లు కురిపించారు.

# లీకేజీ నిందితులకు... పదేళ్ల జైలు.. కోటి జరిమానా

### పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

### అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

**న్యూఢిల్లీ జూన్ 22(నిఘా న్యూస్):** దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలు పెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ విరీన్స్)యాక్ట్ -2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా,%శ్రీ% ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి

అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసులుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే ,వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి, ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు.

పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కవిరీషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.

# సింగరేణి ప్రైవేటీకరణ ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ పారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ గనులను కేటాయించినా కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేక పోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడిరచారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, వీరీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి వీరీరు, వీరీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

## జీఎస్టీ సమావేశంలో భట్టి ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ జూన్ 22(నిఘా న్యూస్):** విభజన చట్టంలో కేంద్రం నుంచి విడుదల కావాల్సిన రూ. 2200 కోట్లు ఇంకా విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగి పోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సవిరీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దన్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడిరచారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సవిరీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హావిరీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఫ్రీ బడ్జెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బ్జడెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు వచ్చాయని తెలిపారు. ఉపాధి హావిరీ నిధులు ఆస్తుల సృష్టి పనులకు వినియోగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించాలని కోరామని భట్టి విక్రమార్క అన్నారు.

## హైదరాబాద్ వస్తే... ఏ జబ్బు అయినా నయం అవుతుంది

(మొదటిపేజీ తరువాయి)

క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు. భవిష్యత్ లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్‌కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హావిరీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హావిరీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి. రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు.

# అమరావతి నిర్మాణానికి వైద్య విద్యార్థి విరాళం

### పొలం అమ్మి 25 లక్షలు అందించిన వైష్ణవి

### పోలవరానికి మరో లక్ష విరాళం అందచేత

### లిఅమరావతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి జూన్ 22(నిఘా న్యూస్):** రాజధాని అమరావతికి రూ.25 లక్షల విరాళం ఇచ్చిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవిని సిఎం చంద్రబాబు అబినందించారు. పొలం అమ్మి రాజధానికి విరాళం ఇచ్చిన వైష్టవి స్ఫూర్తిని అభినందించిన సీఎం చంద్రబాబు రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవిని నియమించిన సిఎం చంద్రబాబు పోలవరం కోసం మరో లక్ష విరాళం ఇచ్చిన వైష్ణవిని ప్రశంసించారు. తండ్రితో కలిసి రెండు చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసారు. రాజధాని అమరావతి,రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి



నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు లక్ష చొప్పున విరాళం ఇస్తూ సీఎం చంద్రబాబుకు చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయం అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి,తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటి యువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనుసు చాటిని వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తి దాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతికి బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజ్ లో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ సందర్భంగా వైష్ణవితో పాటు, ఆమె తండ్రి అంబుల మనోజ్ ను సిఎం చంద్రబాబు అభినందించారు.

## రైతు రుణమాఫీతో సంబరాలు

### స్వీట్లు పంచిపెట్టిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్ 22 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కథలపూర్ మండలం తండ్రియాల గ్రామంలో రైతులతో కలిసి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## మూలవాగులో మృతదేహం

### గుర్తుపడితే వివరాలు తెలపండి



**వేములవాడ, జూన్ 22 (నిఘా న్యూస్):** ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందాజా 30 నుంచి 40 సం మధ్యలో ఉంటుంది బ్లాక్ ప్యాంటు వైట్ షర్ట్ చేతికి వాచ్ ధరించబడి షూ వేసుకొని ఉన్నాడు.ఈ వ్యక్తి యొక్క శవం మల్లారం రోడ్డులో ఉన్న ఇసుక రీచ్ లో కనుగొనబడినది.ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల వేములవాడ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656413 కి సమాచారం అందించాలని కోరారు.

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**వేములవాడ, జూన్ 22 (నిఘా న్యూస్):** వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి కనుకయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ బిల్లును క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదం తెలపడం హర్షణీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అలాగే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ కు మరమ్మతులు



**వేములవాడ, జూన్ 22 (నిఘా న్యూస్):** గత ఆరు నెలలుగా చెక్క పల్లి రోడ్ లో సెంట్రల్ లైటింగ్ రాకపోవడంతో చీకటి వలన వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి విద్యుత్ లైట్స్ మరమ్మతుల కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చెప్పడంతో అధికారులు సెంట్రల్ లైటింగ్ విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. ఫోన్ చేసి చెప్పడంతో వెనువెంటనే స్పందించి సెంట్రల్ లైటింగ్ విద్యుత్ మరమ్మత్తులు చేయిస్తున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి తమ తరుపున తమ వార్డ్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన 25 వ వార్డ్ సభ్యులు గూడూరు లక్ష్మీ మధు.

## దత్తాత్రేయ స్వామి దేవాలయంలో అన్నదానం




**మనోహరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ పట్టణ శివారులో గల దత్తాత్రేయ ఆశ్రమ దేవాలయంలో పౌర్ణమి రోజు సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి భక్తుడు శ్యామ్ యాదవ్ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, అరుణ్, నర్సింగ్ రావు, కనిగిరి సుదర్శన్, డీఎన్ రాజు, టెంట్ హౌజ్ సుధాకర్, ఉట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు ర్యాంకుల నిబంధన ఎత్తివేయండి

- గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్
- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్



**మల్కాజ్గిరి, జూన్ 22 (నిఘా న్యూస్):** బీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ అడ్మిషన్లలో 10 వేల ర్యాంక్ నిబంధన ఎత్తివేయాలని బీసీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బూర వెంకటేశంను కోరిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్. 2008లో అప్పుడు ప్రభుత్వంతో కొట్లాడి ఫీజుల రియంబర్స్మెంట్ స్కీమ్ సాధించామని, బీసీ ఈ లో ఉన్న ముస్లిమ్స్ మైనారిటీలకు ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులు ఇస్తున్నారని కానీ బీసీ విద్యార్థులకు మాత్రం 10 వేలు ర్యాంకు నిబంధిత పెట్టి మిగిలిన వారికి కేవలం 35 వేలు మాత్రమే ఇస్తున్నారని దానివల్ల టాప్ టెన్ కాలేజెస్ లో బీసీ విద్యార్థులకు సీట్లు వచ్చిన అట్టి ఫీజులు లక్ష నుంచి రెండు లక్షలు ఉండడంతో కట్టలేక చదువుకు దూరం అవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీ విద్యార్థులకు ర్యాంకు నిబద్ధత ఎత్తివేస్తామని అందరిలాగే ఎస్సీ ఎస్టీ మైనార్టీల, బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టారని కాబట్టి వెంటనే ఈ పదివేల ర్యాంకు నిబద్ధత ఎత్తివేసి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని విక్రమ్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో శ్యాం కురుమ, దుర్గయ్య గౌడ్, గణేష్ చారి, ఇంద్రం రజక, పానుగంటి విజయ్, భాస్కర్ మేరు, బీసీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## మరిశర్లకు గ్లోబల్ ఎచివర్స్ ఎక్సలెన్స్ అవార్డు

- ఉత్తరాంధ్రలో నీటి వనరుల ఆక్రమణలను తొలగించాలి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమూర్తి



**న్యూఢిల్లీ శ్రీకాకుళం, జూన్ 22 (నిఘా న్యూస్):** జల వనరులు పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడుకు గ్లోబల్ ఎచివర్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 18న ఢిల్లీలో గ్లోబల్ ఎచివర్స్ ఎక్సలెన్స్ అవార్డు తీసుకోవడంతో పాటు గత మూడు రోజులుగా ఢిల్లీలో కేంద్ర మంత్రులను, పార్లమెంట్ సభ్యులను, స్వచ్ఛంద సంస్థలను కలుసుకొని ఉత్తరాంధ్రలోని నీటి వనరుల ఆక్రమణలను తొలగించాలని వినతిపత్రం ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం అందించారు.దేశంలోని నీటి వనరుల ప్రాధాన్యతపై వివరిస్తూ ఢిల్లీలోని ఏపీ భవన్ లో పత్రికా సమావేశాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. ఉత్తరాంధ్రలోని నీటి వనరులను పరిరక్షించాలని రాష్ట్రపతి భవన్ కు, ప్రధానమంత్రి కార్యాలయానికి స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు.దేశంలోని నీటి వనరులను పరిరక్షించడానికి ఒక జాతీయ విధానం తీసుకురావాలని, దీనికోసం జాతీయస్థాయిలో కమిషన్ వేయాలని కోరడం జరిగిందని అన్నారు.రాబోయే ముప్పును ముందుగానే గ్రహించి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జాగరపు ఈశ్వర ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ అవుట్ పోస్ట్ కు సిబ్బందిని నియమించండి



### కార్పొరేటర్ బన్నాల గీత

**చిలుకా నగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** చిలుక నగర్ డివిజన్ లోని చిలుకా నగర్ చౌరస్తాలో ఉన్న పోలీస్ అవుట్ పోస్టుకు ప్రతి రోజు ఇద్దరు కానిస్టేబుల్ లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి, సీఐ ఎలక్షన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏసిపి చక్రపాణి వెంటనే స్పందిస్తూ సీఐ ఎలక్షన్ రెడ్డి కి ప్రతిరోజు ఇద్దరు కానిస్టేబుల్ ఉండే విధంగా సెక్టర్ ఎస్సై నెహ్రూ కి పొద్దున సాయంత్రం మొబైల్ పెట్రోల్ వెహికల్ తో పాటు తాను కూడా పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి కి చిల్కానగర్ చౌరస్తాలో సర్వే ఆఫ్ ఇండియా పిస్తా హౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి పొద్దున సాయంత్రం ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, జేమ్స్ రాజు, నాగయ్య, పీటర్ పాల్, రవీందర్ గౌడ్, బాలేందర్ నర్సింగ్ నేత బాలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా అనిల్ కుమార్



**వరంగల్, జూన్ 22 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ లో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ లో ఎనిమిది మంది సభ్యత్వం పొందారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ అధ్యక్షునిగా శేర్ల అనిల్ కుమార్ సెక్రెటరీగా కందికొండ కుమారస్వామి కోశాధికారిగా సిహెచ్ సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని ప్రమాణస్వీకార కార్యక్రమం డాక్టర్. కౌడి చంద్రశేఖర్ ఆర్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు షేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంగా అప్పగించిన అధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పర్యావరణానికి, ఆకలితో బాధపడుతున్న ప్రజలకు, కంటి చూపుతో బాధపడుతున్న, షుగర్ వ్యాధిగ్రస్తులకు, క్యాన్సర్ బారిన పడిన శిషువులకు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, నిర్వహించి రాబోయే సంవత్సరంలో 45 వేల మంది ప్రజలకు న్యాయం చేకూరేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ఎన్.వెంకటేశ్వరరావు డాక్టర్.చంద్రశేఖర్ ఆర్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎన్ సుధాకర్ రెడ్డి, జి.సురేష్ కుమార్, కే.సుభాష్, హబీబ్, నివేదిత రెడ్డి, డాక్టర్ జి.రాము, డాక్టర్ ఏ. రాజగోపాల్, చందా మనోహర్ లయన్ బరుపాటి రవి, ఎండి యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత




### పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు

**వరంగల్, జూన్ 22 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ లోని అశోక సెంటర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ప్లే కార్డ్స్ చేత పట్టి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ మీద ప్రధానమంత్రి మోడీ స్పందించాలని, నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని, పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, పేపర్ లీక్ అయిన రాష్ట్రాలలో నీట్ పరీక్ష మళ్లీ రీ కండక్ట్ చేయాలని, నేడు శాంతియుతంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడించిన పిడిఎస్ యు. ఇతర విద్యార్థి సంఘ నాయకులపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు వై.దీపక్ మహేంద్ర, ఏ గోపీచంద్ వి రాజు సాయి చరణ్, నాని, గణేష్, శృతి, అనిత, ప్రణవి కీర్తిక, కృషిక, అనిత స్పందన ప్రియ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను కలెక్టర్ కు పరిచయం చేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి తో జిల్లా రివ్యూ లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణ రావు,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి లతో పాల్గొన్న పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమావేశ అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రత్యేకంగా తన ఛాంబర్ కు తీసుకు వెళ్లి కలెక్టర్ కు పరిచయం చేయించారు. అందుకు నేతలు శాలువా,పూల బుకే తో వనపర్తి కి నూతన బాధ్యతలు తీసుకున్నందుకు కలెక్టర్ కు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు,కోటేశ్వర్ గౌడ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ సాయం



**కారేపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** సింగరేణి గ్రామపంచాయతీ పెద్దమ్మగడ్డ చెందిన దిండి నారాయణ అనారోగ్యంతో మరణించాడు. దిండి నారాయణ వారి కుటుంబానికి షేక్ గౌసుద్దీన్ శనివారం దశదిన కర్మలకు నిత్యావసర సరుకులను మైనార్టీ జిల్లా నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ షేక్ గౌసుద్దీన్ గారు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ టిఆర్ఎస్ నాయకుడు ఎండి కలియుల్లా ఖాన్ పేరు వెంకటేశ్వర్లు తురక రవి దిండి సీత రాములు దిండి కోటయ్య దిండి నాగేశ్వరావు తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమంద నాగరాజు నాయకులు హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు జూపల్లి వెంకన్న గోపి రామారావు విజయ్ కొడుదల కృష్ణ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గాదంకి విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ



**చంద్రగిరి, జూన్ 22 (నిఘా న్యూస్):** పాకాల మండలం గాదంకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన విద్యా కిట్లను స్థానిక నాయకులు, హెచ్.ఎం.వెంకట నారాయణ చౌదరి,ఉపాధ్యాయుల సమక్షంలో మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి శనివారం అందజేశారు. విద్యార్థులకు బ్యాగులు,పెన్నులు,పుస్తకాలు,యూనిఫారంలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఐదు పథకాలపై సంతకాలు చేసి జీవోలు విడుదల చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.నారా చంద్రబాబు నాయుడుకి ఉన్న ముందు చూపుతో విద్యారంగం అభివృద్ధి కోసం చెప్పిన మాట ప్రకారం డీఎస్సీ పై మొదటి సంతకం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య,రవి రాజు, సుబ్బు సుదర్శన్ బాబు ఉపాధ్యాయులు బాలాజీ,కేదార గౌరీ, హసీనా బేగం,కల్పన,రెడ్డి సుశీల,వరలక్ష్మి,శివప్రసాద్ రావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయ నగర్ లో 40 లక్షలతో సిమెంట్ రోడ్లు



**నాచారం, జూన్ 22 (నిఘా న్యూస్):** కార్తికేయ నగర్ వీధి నెంబర్ 9, 10 లలో 40 లక్షల రూపాయలతో ప్రారంభం కానున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మిగిలిన కార్తికేయ నగర్ రోడ్లన్నీ కూడా తొందర్లోనే శాంక్షన్ చేయించి రోడ్లు వేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ కార్తికేయ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటి వరకే పూర్తయ్యాయని మరి కొద్ది రోజుల లోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, డిప్యూటీ ఇంజనీర్ రూప అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను డిజిటలైజ్ చేయండి

- అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి
- మనం ప్రజల వెంట ఉంటే పదవులు అవంతటికవే వస్తవి
- మంత్రి జూపల్లి కృష్ణారావు






**పెబ్బేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** అధికారులు జవాబు దారీతనంతో పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి,జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తీర్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా నిర్లక్ష్యాన్ని వీడి, జవాబుదారీ తనంతో అత్యంత పారదర్శకంగా పని చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి ఆ డాటాను డిజిటలైజ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే అధికారులు అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పేదలకు ప్రభు త్వం అందజేసే సంక్షేమ పథకాలను వారికి అందేలా చూడాలన్నారు. ఏ ఒక్క నిరుపేదకు అన్యాయం జరగవద్దన్నారు. తదనంతరం ఎంపీటీసీలకు జడ్పిటిసికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసిల్దార్ తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధులు



**ఏ.ఎస్.రావు నగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** చర్లపల్లి డివిజన్ కి చెందిన గీతా పారిశ్రామికులు శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని కలిసి వారి సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 278లో గతంలో ఐదు ఎకరాల భూమిని వారికి కేటాయించారు. అందులో ఈత చెట్లు పెంచుకున్నామని ,కాని ఈ భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించారని, వాటివలన ఆ చెట్లు మొత్తం పాడైపోయాయని ఎమ్మెల్యేకు వివరించారు. గీత పారిశ్రామికులకు దానికీ బదులుగా వేరేచోట ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం వారు కొరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ,అధ్యక్షులు -కాసుల అనంద్ గౌడ్ ఆర్.రామ చంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు రాగిరు నరసింహ గౌడ్ అనంద్ రాజ్ గౌడ్ అంజయ్య గౌడ్ నాథం గౌడ్, రాములు గౌడ్, ఆశోక్ గౌడ్, శశికాంత్ గౌడ్, శ్రవణ్ కుమార్ గౌడ్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక అకార్యక్రమాలలో భాగంగా శనివారం అతుల్య ఆర్ట్స్ అకాడమీ లక్ష్మి దుర్గ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, మహాగణపతి, ఇదిగో భద్రాద్రి, ముద్దుగారే యశోద, పలుకే బంగారమయేనా, జతిస్వరం, ఒకపరికొకపరి, నమశ్శివాయతేయ్, జనుత శబ్దం, శృంగారలహరి మొదలైన అంశాలను లాస్య ప్రణవి, సోనాలిక ఆధ్య, వెరోనికా వేదం, శాన్వి, తనూజ, ప్రవల్లి, ధన్వి, అభిజ్ఞ తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

## నర్సాపూర్ క్రాస్ రోడ్ లో... నిరుపయోగంగా మారిన ఐలాండ్



**తూప్రాన్, జూన్ 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 30 లక్షల నిధులతో నర్సాపూర్ క్రాస్ రోడ్ లో అందమైన ఐలాండ్ నిర్మాణం చేయడం జరిగింది. ఇది ప్రారంభం అయిన తరువాత రంగురంగుల విద్యుత్తు లైట్లతో విరజిమ్మే వాటర్ పూల్స్ ద్వారా వచ్చి పోయే వాహన దారులకు చూపరులకు రాత్రుల్లో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కానీ గత కొంతకాలంగా ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమో లేక అధికారుల నిర్లక్ష్యమో దీనిని పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## రేపు మంచినీరు మురుగునీటి సమస్యలపై ప్రజావాణి

**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీటి సరఫరా మురుగునీటి సమస్యలపై ఈ నెల 24 వ తేదీ సోమవారం బీరప్ప గడ్డ డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, జనరల్ మేనేజర్ పి. సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మంచినీటి సరఫరా, మురుగు నీరు వంటి సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కేంద్ర మంత్రిని కలిసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



**షాద్ నగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** జాతీయ మానవ హక్కుల సామాజిక న్యాయ సంఘం తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాసాల నాగరాజు హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కేంద్రమంత్రితో మాట్లాడుతూ నేషనల్ హ్యూమెన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ కార్యకలాపాలు నిర్వహించడం రాష్ట్ర రాజధానిలో కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కిషన్ రెడ్డి స్పందిస్తూ అవకాశం ఉన్నంత మేరకు పని అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో కాసాల నాగరాజ్ తో పాటు రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే హామీలను వేగవంతంగా అమలు చేయాలి

- రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలి
- మంత్రికి వినతి పత్రం అందజేసిన మున్సిపల్ పాలకవర్గం సభ్యులు



**పెబ్బేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ పరిధిలో ప్రధాన సమస్యలు అయినటువంటి సంతస్థలం, రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్తు మరియు ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు మొదలుకొని పలు సమస్యల గురించి శనివారం పెబ్బేరుకు విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘా రెడ్డికి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, పాలక వర్గం సభ్యులు మండల పరిషత్ కార్యాలయంలో వారిని కలిసి వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వంలో పెబ్బేరు-వనపర్తి అనుసంధానం చేసే రోడ్డు వెడల్పు చేసి డ్రైనేజీలు నిర్మించుట కోసం రెండు కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో టెండర్ వేయడం జరిగిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న ఇప్పటి వరకు అగ్రిమెంట్ కావడం లేదని అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం అందించిన డబల్ బెడ్ రూములను పాక్షికంగా ఇల్లు కోల్పోయిన వారికి ప్లాట్లను వారికి అందించాలని,శాసనసభ ఎన్నికల్లో సంత విషయంలో ఎమ్మెల్యే చేసినటువంటి వాగ్దానాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డికి కూడా వినతిపత్రం అందజేసినట్లు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**హైదరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** గచ్చిబౌలి లోని సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఆశా కార్యక్రమం ద్వారా వికారాబాద్ జిల్లాలోని సోమన్ గుర్తీ, దేవనినిగూడ, కెరవెల్లి, సిరిగాయపల్లి లోని ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న ఒకటి నుండి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 250 స్కూల్ బ్యాగ్స్, జామెట్రీ బాక్స్, వాటర్ బాటిల్స్ , స్కెచ్ పెన్స్, క్రయాన్స్, పెన్నులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సైబేజ్ సీనియర్ సి.ఎస్.ఆర్ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో తమ కంపెనీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లితండ్రులకి మంచి పేరు తీసుకురావాలి అని, కష్టపడి చదివితే భవిష్యత్ బాగుంటుందని మంచి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఇంతకుముందు సోమన్ గుర్తి లో ప్రభుత్వ పాఠశాల లోని తరగతి గదులకి రంగులు వేయించడం, నూతన క్లాస్ రూం, టాయిలెట్ నిర్మాణం, సిరిగాయిపల్లీలో స్కూల్ గదులకి వివిధ చిత్రాలతో పెయింటింగ్ వేయించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో పాఠశాల అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సి.ఎస్.ఆర్ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్, వెంకటేశ్, దేవేంద్ర, సత్య సాయిరాం, కార్తిక్, సాయి, రాజశేఖర్, సిల్కీ, గుల్షన్, శక్తి, రష్మిత, సంతోష్, కె.సితారాం రెడ్డి, స్కూల్ హెడ్ మాస్టర్స్ అంజిలయ్య, రాకేష్, నరేందర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టి కేసులలో.. బాధితులకు సత్వర న్యాయం అందాలి


### డిబీఎఫ్ ఆధ్వర్యంలో పరకాల ఏసీపికి సన్మానం



**హన్మకొండ, జూన్ 22 (నిఘా న్యూస్):** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో విచారణను వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చూసి బాధితులకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు చుంచు రాజేందర్ కోరారు. ఈ మేరకు శనివారం పరకాల ఏసీపి కిషోర్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల భూములను ఇతర కులాలవారు కబ్జాచేసుకోని దళిత కుటుంబాలను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. రోజు రోజుకు దళితుల మీద, ఆదివాసీల మీద,మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని వీటిని అరికట్టడములో పోలీసుల పాత్ర మరువలేనిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆసైండ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్,కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సందెల రవీందర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, మాజీ సర్పంచి మాదాసి సాంబయ్య, గిన్నారపు శ్రీకాంత్, మాదాసి రాజు, మాదాసి సురేందర్ తదితరులు పాల్గోన్నారు.

## హెచ్ఎండిఏ లేఔట్ లో అసాంఘిక కార్యకలాపాలు

- ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి



**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగయత్ లేఔట్ లో గల్లీ గల్లీలలో విపరీతంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం, అర్ధరాత్రి వేళలో వీధిలైట్ల ఆన్, ఆఫ్ బాక్సులను పగలగొట్టి రాత్రి మద్యం సేవించడం తెల్లారిందాక గంజాయి కొట్టడం అలవాటుగా మారిందని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. ఉదయం వాకింగ్ చేసే వాకర్స్ కు లే అవుట్ లో అన్ని రోడ్లపై తాగి పడేసిన బీరు సీసాల గాజు ముక్కలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 420 ఎకరాల భగయత్ లేఅవుట్ కు పోలీసు అవుట్ పోస్టింగ్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమ్మద్ అలీని కలిసి వెల్ఫేర్ అసోసియేషన్ వారు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని, కానీ లే అవుట్ లో ఇలాంటి ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉప్పల్ పోలీసులు ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టి అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపి వారిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. లేఅవుట్ లో రాత్రి వేళలో పెట్రోలింగ్ పెంచాలని ఆయన కోరారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అంబర్ పేట్, జూన్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేటలోని ఎస్ఆర్ జి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ అమృతతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 99 మందికి కళ్యాణ లక్ష్మీ, 57 మందికి 57 షాది ముబారక్ చెక్కులను వారు పంపిణీ చేశారు. తమకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించే దిశగా కృషిచేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మార్వో మీరాబాయి, డిప్యూటీ తాసిల్దార్ హాజీ, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాబాయ్, అబ్బాయికి రైతుల జేజేలు

### దండు గోపాలపురంలో విత్తనాల పంపిణి



**శ్రీకాకుళం, జూన్ 22 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు రైతులకు అవసరమైన విత్తనములు టిడిపి నాయకులు పంపిణీ చేసారు. శనివారం దండుగోపాలపురం సచివాలయంలో దండు గోపాలపురం, చెట్లతాండ్ర, ఆరికవలస గ్రామ రైతులకు విత్తనాలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు.రైతులకు సకాలంలో అవసరమైన విత్తనములు అందించి, విత్తనాలు కొరత లేకుండా తగు తక్షణ చర్యలు చేపట్టిన రాష్ట్ర,కేంద్ర మంత్రులు బాబాయ్, అబ్బాయిలకు రైతులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో చెట్లతాండ్ర సర్పంచ్ పంగ అసిరినాయుడు,ఆరికవలస సర్పంచ్ గున్న దండాశి, దండుగోపాలపురం మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, సంతబొమ్మాళి మండలం ఐటీడీపి అధ్యక్షులు బెండి అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆరంగి మధు,అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆనంద్ తో పాటు రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం



**వలిగొండ, జూన్ 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ హోమం ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద పండితులచే స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వాయిద్యాలతో జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి సుదర్శన్ నాగయ్య కొత్త రామచంద్రం రవీందర్ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఆరోపణలతో కాలం గడుపుతున్న ఎమ్మెల్యే

- దమ్ముంటే రుజువులతో ప్రజాక్షేత్రంలోకి రండి
- ప్రజల దృష్టిని మార్లల్చడానికే నిరంజన్ రెడ్డిపై విమర్శలు
- బిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్

**వనపర్తి, జూన్ 22 (నిఘా న్యూస్):** ప్రజల దృష్టిని మరల్చడానికే మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని, ఆరోపణలు చేస్తూ కాలం గడపడం కాదు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ కోరారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడు నెలలు కావస్తున్న నియోజకవర్గంలో నేటికీ ఒక్క అభివృద్ధి పని కోసం నిధులు తీసుకురాలేదని, నిత్యం నిరంజన్ రెడ్డిని నిందించడమే పనిగా పెట్టుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో పూర్తి అవగాహనతో భవిష్యత్తు తరాలకు అభివృద్ధిని అందించిన ఘనత మా నాయకుడు నిరంజన్ రెడ్డిదని, వందల కోట్లతో అభివృద్ధి ధ్యాసగా పనిచేసి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు,రోడ్ల విస్తరణ,చెరువుల మరమత్తులు,జిల్లా కేంద్రం,మెడికల్ కళాశాల, జేఎన్టీయూ కళాశాల,టౌన్ హాల్,మార్కెట్ యార్డు,సమీకృత మార్కెట్ యార్డు, నియోజకవర్గానికి తలమానికం ఏదుల రిజర్వాయర్ వంటి శాశ్వత పనులు చేపట్టి నిరంజన్ రెడ్డి చరిత్రలో నిలిచి పోయారని ఆయన గుర్తు చేశారు.



ప్రజలు మీరు చేసిన దుష్ప్రచారం నమ్మి ఓడించిన వారి తీర్పును గౌరవించి ప్రతిపక్ష నేతగా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలలో కలిసిపోతున్న నిరంజన్ రెడ్డి మీద లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం గడపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి మెఘారెడ్డి బొందపెడతాం, పాతిపెడతాం, కర్రు కాల్చి వాత పెడతాం,అంతు చూస్తాం, జైలుకు పంపుతాం అంటూ ఉతపదాలు విని విని ప్రజలు విసిగి వేసారి పోయారని చెప్పారు. మాజీమంత్రిని జైలుకు పంపడం కాదు మీరు ప్రజలలో చులకన కావడం ఖాయమని, బట్టకాల్చి మీదవేయడం కాదు ఆరోపణలకు రుజువులు ఉంటే ప్రజాక్షేత్రంలో పెట్టీ దోషులుగా నిలబెట్టండని ఆయన సవాల్ విసిరారు. సిబిఐ,ఈడి అంటూ విచారణ కమిటీ అంటూ చప్పట్లు,ఈలలు వేయించుకొని సంబరపడడం మీకు అలవాటు అయిందని, నియోజకవర్గంలో గత శాసనసభ్యులు అభివృద్ధి కోసం ఆరోగ్యకరమైన పోటీ పెట్టుకొని ఒకరిని మించి ఒకరు అభివృద్ధి చేశారని, అదృష్టం కలసి వచ్చి ఎమ్మెల్యే అయినారని, ప్రజల తీర్పు గౌరవిస్తూ గత పాలకులను మరిపించే విధంగా అభివృద్ధి చేస్తారని ఆశించిన ప్రజలకు అవగాహన లేక ఏమి చేయాలో తోయక నిత్యం నిరంజన్ రెడ్డిని నింధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అవినీతి జరిగిందని చెప్పడం ఎందుకు,వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి గాని ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకో ప్రకటన చేస్తూ మీ చేతకానితనంతో ప్రజలలో చులకన కావద్దని నందిమల్ల అశోక్ హితవు పలికారు.

## హబ్సిగూడలో కార్పొరేటర్ పర్యటన



**హబ్సిగూడ, జూన్ 22 (నిఘా న్యూస్):** హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. హబ్సిగూడ సీట్ నెంబర్- 1 సుప్రభాత్ హెూటల్ పక్క వీధిలో కాలనీ యజమానుల ఫిర్యాదు మేరకు శనివారం కార్పొరేటర్ డ్రైనేజ్ సమస్యలు శానిటేషన్ వెటర్నరీ సమస్యలు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ సంబంధిత సమస్యలపై అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఏ. ఈ. ఆసిఫ్ శానిటేషన్ డి ఈ. చందన ఏ ఈ. సాయికిరణ్ అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న వెంకటేష్‌కు సన్మానం



**పెబ్బేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా సబ్ ఆర్డినేట్‌గా పనిచేస్తున్న మందడి వెంకటేష్ ను తహసిల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కొత్తకోట పట్టణానికి చెందిన మందడి వెంకటేష్ పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో 2018 సంవత్సరం నుంచి జూన్ 2024 వరకు ఆఫీస్ సబ్ ఆర్డినెట్ గా పనిచేశారు.ఈ సందర్భంగా మందడి వెంకటేష్ కు వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ రాగ పదోన్నతిపై చిన్నంబావి మండలం వెళుతున్న సందర్భంగా పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది మందడి వెంకటేష్ ను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మికాంత్,ఆర్ఐ రాఘవేంద్ర,జూనియర్ అసిస్టెంట్స్ శ్రీను, మదన్మోహన్, కృష్ణ, మురళి, సురేష్,పరమేష్, వంశీ, వెంకటయ్య, సుదర్శన్, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

### విద్యాశాఖ అధికారి బాలాజీ



**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా పని చేస్తామని తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి బాలాజీ వెల్లడించారు. శనివారం తిరుపతి నగరపాలక ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి పాఠశాలలో విద్యార్థులకు, స్టూడెంట్స్ కిట్ లను పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ నిరంతరం పాఠశాలు పర్యవేక్షిస్తూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి చేసే విధంగా ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యా సామాగ్రి, పోషక విలువలు కలిగిన కోడిగుడ్డు, చిక్కి, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య,స్నేహపూరిత వాతావరణం,మానసిక,శారీరక ఉల్లాసానికి అవసరమైన క్రీడలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. అనంతరం ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, హేమ మాధురి,కృష్ణవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సహజ వనరుల పరిరక్షణ అందరి బాధ్యత

### గాంధీ సంస్థల చైర్మన్ డా.గున్న రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల ఆధ్వర్యంలో సహజ వనరుల పరిరక్షణను ఏడాది పొడవునా చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం గాంధీ విజ్ఞాన్ కేంద్రం, గాంధీభవన్ లోని కార్యాలయంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ విజయ్ కుమార్ వేప మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈరోజు నాటిన మొక్కలు ఏడు సంవత్సరాల తర్వాత మంచి ఆక్సిజన్ తో కూడిన గాలి, నీడనిస్తూ సమ శీతోష్ణస్థితికి ఉపయోగపడే ఒక ఔషధ మొక్క అని అన్నారు. సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలైన నారాయణపేట, వికారాబాద్ జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాల్లో విస్తృతంగా, వేప, జువ్వి, మర్రి, చింత, జామ, దానిమ్మ, లాంటి మొక్కలు నాటించి సంరక్షిస్తానని, వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఒడిసి పట్టి కార్యక్రమాలను తమ ప్రతినిధుల ద్వారా కృషి చేస్తానన్నారు. తదనంతరం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తన చేతుల మీదుగా డా.ఎస్.విజయ్ కుమార్ కు గాంధీజీ



మెమొంటోను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చేనేత, ప్రకృతి వైద్యం, ఇంధన వనరులు, సేంద్రీయ వ్యవసాయం, సుస్థిర విద్య, కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, ప్రేమ, సత్యం, అహింస మార్గంలో జీవనశైలి అలవాటు చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య వడ్ల సుబ్రహ్మణ్యం, ఏలే బిక్షపతి, వై.చైతన్య రెడ్డి, జె.సతీష్, కే.సంతోష్, కే.సౌజన్య, బి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పక్షవాతానికి మెరుగైన వైద్యం

### చార్మినార్ యునాని ఆసుపత్రి అడిషనల్ డైరెక్టర్, డాక్టర్.జె.వసంత రావ్



**చార్మినార్, జూన్ 22 (నిఘా న్యూస్):** భారతీయ వైద్య విధానంలో యునాని వైద్యం ఒకటని మన పూర్వీకుల కాలం నుంచి యునాని వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని, మన పూర్వీకులు ఇప్పటికీ తెలుపుతున్నారు. యునాని వైద్యంలో భాగంగా పక్షవాతం వైద్యానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యునాని చార్మినార్ ప్రత్యేక పేరు గడించిందని వివిధ జిల్లాల ప్రజలు తెలుపుతున్నారు. ప్రభుత్వ జనరల్ యునాని ఆసుపత్రి హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతంలో 1938 వ సంవత్సరంలో ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో స్థాపితమై ఇప్పటికీ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించ బడుతుంది. రోగులతో ఆసుపత్రి సందడిగా ఉంటుంది. ఈ సందర్భంగా చార్మినార్ యునాని ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ డైరెక్టర్ యునాని తెలంగాణ డాక్టర్ జె.వసంతరావ్ మాట్లాడుతూ పక్షవాతానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇప్పటికీ ప్రసిద్ధి చెంది ఈ ఆసుపత్రి విరాజిల్లు తున్నదని వారు తెలిపారు. అల్లోపతి ఆసుపత్రులలో పక్షవాతానికి అల్లోపతి వైద్యం అందించిన అనంతరం దీర్ఘకాలికంగా ఔషధాలు వినియోగించ వలసి వస్తే స్వయాన అల్లోపతి వైద్యులే చార్మినార్ యునాని ఆసుపత్రికి బాధితులను తరలిస్తారని తెలిపారు. ప్రకృతి పరంగా మొక్కలతో తయారైన ఔషధాలను మాత్రమే వ్యాధిగ్రస్తులకు అందించి, వ్యాధిని పూర్తిగా నయం చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఈ ఆస్పత్రి ఓపి విభాగానికి రోజుకు 700 నుంచి 800 మంది వరకు అనారోగ్య సమస్యలతో ప్రజలు వస్తూ ఉంటారని పేర్కొన్నారు. పక్షవాత బాధితులు నరాల బలహీనతతో జీర్ణకోశ వ్యాధుల బాధితులు, కాలేయ సంబంధిత రోగులు, కాలేయ బలహీనత, మూత్ర పిండానికి సంబంధించిన బాధితులు, మహిళల అనారోగ్య సమస్యలతో మహిళలు, చర్మ సంబంధిత వ్యాధిగ్రస్తులు, తదితర అనారోగ్య బాధితులు ఓ.పి విభాగానికి వస్తూ ఉంటారని, దీంతోపాటు ప్రసూతి వైద్య విభాగంలో సైతం ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి సాధారణ ప్రసవాలు చేయడం జరుగుతుందని వివరించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన వారికి యునాని వైద్యంలో ప్రథమంగా వ్యాధి రావడానికి గల కారణాలు తెలుసుకొని వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. రక్త, మూత్ర పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యునాని వైద్యంలో ఎటువంటి దుష్ప్రభావం ఉండదని ప్రజలకు భరోసా కల్పించారు. దీర్ఘకాలిక రోగాలను సైతం నయం చేయగల శక్తి సామర్థ్యం యునాని వైద్యానికి ఉందని స్పష్టం చేశారు. ఓపి విభాగంలో వ్యాధి నయం కాని రోగులకు భర్తీ రోగుల చికిత్స విభాగంలో భర్తీ చేసుకుని వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. భర్తీ రోగుల చికిత్స విభాగంలో ఉన్న రోగులకు మూడు పూటలా భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుంచి రోగులు ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని వివరించారు. కావున అనారోగ్య సమస్యలతో ఉన్న ప్రజలు యునాని ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎఫ్ టి ఎల్ భూములు అన్యాక్రాంతం కావొద్దు

- ఇరిగేషన్ అధికారుల అప్రమత్తంగా ఉండాలి
- నాలుగు మండలాల అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష



**సంగారెడ్డి, జూన్ 22 (నిఘా న్యూస్):** సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డిలోని తన క్యాంపుకార్యాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నిధులు మంజూరు అయిన పనుల వివరాలు వాటి పురోగతిని సమీక్షించారు. పనుల స్థాయిని సంబంధిత శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గంలో రోడ్లు, పెండింగ్ పనులపై చర్చించి పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పసల్వాది మంజీరా బ్రిడ్జి వద్ద చెక్ డ్యాం నిర్మాణ పనులపై చర్చించారు. పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో చెక్ డ్యాములు, గంగా కత్వ లైనింగ్ పనులు,నక్కవాగు పై చేక్ డ్యాంలు, మల్కాపూర్ పెద్ద చెరువుపై వానకాలం దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు. నియోజక వర్గంలో చెరువు కుంటలు ఎఫ్ టి ఎల్ పరిధిలో భూములు ఎలాంటి ఆక్రమణలకు తావు లేకుండా చూడాలని అన్నారు. చురువులు కుంటలు కపడక కాపాడక పోతే భావితరాలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు.ఎఫ్ టి ఎల్ భూముల జోలికి వస్తే ఉపక్షించరాదని పేర్కొన్నారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని నారాయణ రెడ్డి కాలనీ నీటి ముంపుకు గురి కాకుండా చూడాలని.దూది భాయ్, మసాని కుంట చెరువులకు ఇబ్బందులు రాకుండా ముందుగానే అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. సింగూర్ రైట్ కెనాల్ ను పెద్దాపూర్ వరకు పొడిగించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే సూచించారు. సదాశివపేట ఎంపీపీ బిల్డింగ్ పనుల స్థితిని తెలుసుకున్నారు. నియోజకవర్గంలో నూటికి నూరు శాతం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలో మొత్తం 21 బస్తీ దవఖానాలు మంజూరు కాగా అందులో ఆరు బస్తీ దవఖానాల పనులు ప్రారంభం అయ్యాయని,మరో ఐదు బస్తి దవాఖానాల కోసం స్థలం చూస్తున్నట్లు ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. కంది మండల ప్రజా పరిషత్ నూతన కార్యాలయం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గం లోని రోడ్లపై ప్యాచ్ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పురోగతిపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్డుపై సెంట్రల్ లైటింగ్, బిటి పనులు పూర్తి చేయాలని సూచించారు. సంగారెడ్డి ఐబి నుంచి బైపాస్ బసవేశ్వర స్టాచ్ వరకు ఫోర్ లైన్ రోడ్, రాజంపేట రోడ్డు పనుల వివరాలు పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, డిప్యూటి ఈ ఈ పీఆర్ దీపక్ డిప్యూటి డి.ఈ (ఐ అర్ ఐ)బాల గణేష్, డిప్యూటి డి ఈ (అర్ అండ్ బి) రవీందర్ శశాంక్ కొండల్ రెడ్డి జీవి శ్రీనివాస్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను శనివారం కలిసి పలు ఆహ్వానాలు వినతిపత్రాలు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చేపడుదామన్నారు.

-కుత్బుల్లాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):

## సిపిఎం శిక్షణా తరగతులు ప్రారంభం

### నూతన ప్రభుత్వం ప్రజలు ఆశలు నెరవేర్చాలి




**చోడవరం, జూన్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకుల మాజీ ఎమ్మెల్సీ ఎం వి ఎస్ శర్మ విజ్ఞప్తి చేశారు.రెండు రోజులు పాటు చోడవరంలో జరగనున్న సిపిఎం అనకాపల్లి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వెంకన్న అధ్యక్షతన నిర్వహిస్తున్న క్లాసులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

## అడవిని తలపిస్తున్న తాసిల్దార్ కార్యాలయం



**కారేపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం చుట్టూ దట్టమైన పిచ్చి మొక్కలు, పండ్ల మొక్కలు దట్టంగా పెరిగి చిన్నపాటి చిట్టి అడవిని తలపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రంగా ఉంచాల్సిన సంబంధిత అధికారులు పదేపదే బదిలీపై వెళు తుండటంతో ప్రస్తుతం విధులలో ఉన్న అధికారులు సిబ్బందితో శు భ్రం చేయించాల్సి ఉంది. కానీ పని ఒత్తిడి వల్ల పట్టించు కోకపోవడం వల్ల చుట్టూ చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**మాడుగల, జూన్ 22 (నిఘా న్యూస్):** విద్యార్థులు యువకులు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జి.మాడుగుల సిఐ సూచించారు. మాడుగుల్లోని జూనియర్ కాలేజీని శనివారం సందర్శించారు. విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల జీవితాలు నాశనం చేసే చెడు వ్యసనాలను పొగ తాగడం, మద్యం సేవించడం, జూదం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాడుగుల సిఐ సూచించారు.

## జాతీయ మానవ హక్కుల నూతన కార్యవర్గం



**పలమనేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పలమనేరు పట్టణము నందు నూతన కమిటీని ఎంపిక చేసినట్లు జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం తెలిపారు. అందులో భాగంగా శనివారం పార్థసారథి అధ్యక్షతన సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంస్థ ద్వారా రెండు సంవత్సరాల క్రితం ఓ కమిటీని ఎంపిక చేసి ఇప్పటివరకు 250 ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కరించామన్నారు.ఇలా రెండు సంవత్సరాలు కోసారి కమిటీని రీ ఆర్గనైజేషన్ చేయడంతో ప్రతి ఒక్కరిలోనూ నాయకత్వ లక్షణాలు అలవరచుకొని కొత్త ఉత్తేజముతో ప్రజల కోసం పోరాడడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వీకోట, బైరెడ్డిపల్లి,పలమనేరు,గంగవరం, పెద్దపంజాణి మండలాల నుండి హాజరైన ప్రతినిధులతో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. అధ్యక్షులు. డి. సుబ్రహ్మణ్యం. కార్యదర్శి. టి. మనీ. కోశాధి కారి. బి. తిరువలప్పజి. ఉపాధ్యక్షులు. సాంబ శివ, అన్నపూర్ణ, భూదేవి, శ్యామల. సహాయ కార్యదర్శి. కె.దేవా, భూలక్ష్మి,శివ, గంగిరెడ్డి. రెడ్డప్ప గౌరవఅధ్యక్షులు. జి.హరి గోవిందు కోఆర్డినేటర్. రవికుమార్ తిప్పన్న ఆర్గనైజర్లుగా వినోద్ కుమార్ బాలచంద్ర, మునిరత్నం, నరసింహులు, వీరితోపాటు 15 మంది కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

## కేంద్ర మంత్రి బండిని కలిసిన కార్పొరేటర్



**కరీంనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ గా రెండవ సారి గెలుపొంది, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారిగా కరీంనగర్ కు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో 18వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి-కృష్ణగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రికి శు భాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నేతలు



**మేడ్చల్, జూన్ 22 (నిఘా న్యూస్):** మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కలిశారు. బోయిన్ పల్లిలోని మల్లారెడ్డి నివాసానికి తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి, డబిల్ పూర్ పిఎసిఎస్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంటు హారత్ రెడ్డి, మాజి కో అప్షన్ యూసఫ్, నూతన్ కల్ గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ భాస్కర్, నాయకులు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాల శ్రీనివాస్ మూడవ వర్ధంతి

- అనాధలకు అన్నదానం చేసిన ఛ కుటుంబ సభ్యులు
- శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల



**రాజేంద్రనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** స్వర్గీయ పెండ్యాల శ్రీనివాస్ మూడవ వర్ధంతి సందర్భంగా శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ లోని అనాధాశ్రమాలలో సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అందజేశారు. అలాగే రాజేంద్రనగర్ అత్తాపూర్ మెహదిపట్నం పరిధిలోని పలు ప్రాంతాలలో భిక్షాటన చేస్తున్న వారికి మధ్యాహ్న బోజన్నాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపన అధ్యక్షుడు సాయి మల్లిక్ తో పాటు శ్రీనివాస కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మారంలో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్



**ధర్మపురి, జూన్ 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ఎస్ఐ టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వాహనముల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై జరిమానాలు వేశామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు,ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ఐ వెంట పోలీసు కానిస్టేబుల్స్ మధుసూదన్ రెడ్డి,జి.తిరుపతి, రజనీకాంత్,కె. తిరుపతి పి.రమేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కరువు



**రాజేంద్రనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ లోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ అన్నారు. ఈ మేరకు బుద్వేల్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో వసతులను కల్పించాలని అదేవిధంగా మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే 480 మంది విద్యార్థులు ఉన్న సరిపడ తరగతి గదులు లేక పాఠశాల ఆవరణలో చెట్ల కింద విద్యాభ్యాసం చేస్తున్నారు. త్రాగునీరు సమస్య, మూత్రశాలలకు తలుపులు లేక విద్యార్థిని విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నత చదువులకు పేద విద్యార్థుల భవిష్యత్తు దిశానిర్దేశం చేసే దశలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రాజేంద్రనగర్ మండల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పురోగతిపై పొన్నం సమీక్ష

- కుడి ఎడమ కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్న మంత్రి

**సిద్ధిపేట, జూన్ 22 (నిఘా న్యూస్):** గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం 95శాతం పూర్తి అయినందున వ్యవసాయ క్షేత్రానికి పిల్ల కాల్వల నిర్మాణాలకు భూ సర్వేలను చేపట్టి జులై 10వ తేది లోపు పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మనో చౌదరితో కలసి గౌరవెల్లి ప్రాజెక్టు పిల్ల కాల్వల నిర్మాణంపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో రైతులకు సాగునీరు అందించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని, ఈ ప్రాజెక్టు పరిధిలో ఉన్న వ్యవసాయ పొలాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ ఈ పిల్ల కాల్వల నిర్మాణాలు పూర్తయితే, ఈ మూడు మండలాలకు సుమారు 671 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ పనులకు అధిక ప్రాధాన్యతనిచ్చి జూలై 10వ తారీఖు లోపు పూర్తి చేయుటకు అవసరమైన ఏర్పాట్లతో చేపట్టి పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు కుడి ఎడమ పిల్లకాల్వల పనులపై తిరిగి జులై 11న రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం



జరుగుతుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం పనులు 95 శాతం పూర్తితోపాటు మిగతా ఐదు శాతం పూర్తి చేయాలని, లేకపోతే వర్షాకాలంలో వచ్చే నీటి వరద తాకిడికి, పూర్తయిన పనులకు కూడా నష్టం వాటిల్ల వచ్చని, అందుకు ముందస్తుగా పనులు పూర్తి చేయుటకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులకు వివరించి అనుమతులు పొందుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పనులు పూర్తి స్థాయిలో జరిగితే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ పరిధిలో 500 వందలకు పైగా చెరువులు ఉన్నాయని, ఈ చెరువులకు కుడి కాల్వ కెనాల్ నుండి 47 కిలోమీటర్లు, ఎడమ కాల్వ కెనాల్ నుండి 14 కిలోమీటర్ల వరకు పనులు పూర్తి చేస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న చెరువులకు సాగునీరు అందుతే రైతులు మనకు అన్ని విదాలుగా సహకరిస్తారని అన్నారు. అందుకు ముందుగా పెరిగిన పిల్ల కాల్వల పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన పనులు చేపట్టి రైతు పంట పొలాలను ఆదుకోవలన్నారు. కోహెడ వైపు వెళ్లే ప్రధాన కాలువ నిర్మాణంలో ఉన్న నాలుగు వరసల జాతీయ రహదారి నుండి మలుపుకొనే ప్రాంతంలో ముందస్తుగా నేషనల్ హైవే రోడ్డు రవాణా శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కొన్నిచోట్ల గౌరవెల్లి ప్రాజెక్టు కింద కవరు కానీ చెరువులకు దేవాదుల, రంగనాయక్ సాగర్ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియా పర్యాటక రంగ అభివృద్ధికి చాలా అనుకూలంగా ఉందని, ఈ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల చుట్టూ భూములను సర్వే చేపట్టి నివేదిక అందించాలని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా మత్స్య సంపదను అభివృద్ధి పరిచేలా చర్యలు చేపట్టాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఎన్ సి శంకర్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, సిద్దిపేట ఆర్డిఓ సదానందం హుస్నాబాద్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేసి ప్రజల దీవెనలు పొందుతాం



- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు సుమారు 37 లక్షల రూపాయల చెక్కులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణ రావు కి ఎంపీపీ నూనెటి సంపత్, తహసీల్దార్ జాహెద్ పాషా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేసి ప్రజా దీవన పొందుతామని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీ అందించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను రాజకీయ జీవితంలో ఉన్నంతవరకు ప్రజాసేవ కోసమే నిరంతరం పాటు పడతానని వారు అన్నారు. గత ప్రభుత్వంలో పెద్ద మొత్తంలో రైతుల వద్ద కటింగ్ చేస్తే నేను ఎమ్మెల్యే అయిన తర్వాత గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసామన్నారు. ఎలాంటి ఎన్నిక వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, శ్రీరాంపూర్ మండల ప్రెసిడెంట్ గాజ నవీన్ సదయ్య, తహసీల్దార్ జాహెద్ పాషా,ఎంపీడీఓ రామ్మోహన్ చారి, ఎంపీఓ గోవర్ధన్ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, ఇద్ర కరణ్ రెడ్డి, శ్రీరాంపూర్ యూత్ అధ్యక్షుడు రాణవేన క్రాంతి, అల్లంల దేవేందర్, బంగారు రమేష్, రానావేనా శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా ఒలంపిక్ డే






- క్రీడా సంఘాల భారీ ప్రదర్శన
- జండా ఊపి ప్రారంభించిన జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు వై.ప్రవీణ్

**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** తిరుపతిలో ఒలంపిక్ డే ను క్రీడాకారులు, క్రీడా సంఘాల నాయకులు క్రీడా దేని ప్రజలకు వివరించారు. భారీగా ప్రదర్శన చేశారు. శనివారం ఒలంపిక్ డే సందర్భంగా తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద నుండి తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శనను తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, డిఎస్డివో సయ్యద్ సాహెబ్ జెండాని ఊపి ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా తిరుపతి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, డివైఇ ఓ విచ్చేసి జ్యోతిని వెలిగించి ప్రదర్శనగా బాలాజీ కాలనీ మీదుగా టౌన్ క్లబ్, క్యాంపస్ స్కూల్ మీదుగా తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు ఎస్పీ జేఎన్ఎంహెచ్ స్కూల్ మాల వ్యాధి మున్సిపల్ హై స్కూల్,ఎస్ వి హై స్కూల్,పద్మావతి గర్ల్స్ హై స్కూల్, ఎస్ కే ఆర్ ఎస్ హై స్కూల్, కేంబ్రిడ్జ్ హై స్కూల్,జి ఎస్ ఆర్ మ్యాగ్నెట్ హై స్కూల్,ఎస్వీయూ క్యాంపస్ స్కూల్,ఆర్ఎస్ మాడా మున్సిపల్ హై స్కూల్,గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్,కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎంజీఎం హై స్కూల్, వందలాది మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల నాయకులు,పాల్గొని ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్సి, హెచ్,సాయి కుమార్,డివైఈవో బాలాజీ,ఎంవీఎస్ మణి,శివ ప్రసాద్, ప్రసన్న కుమార్ రెడ్డి,ఏ ఈశ్వర్ ప్రకాష్, పీఏటీలు విజయ కుమారి, సుధా రాణి, రెడ్డప్ప, కైలాష్ షణ్మగం రాజనర్సింహ గజేంద్ర,మురళి, సురేష్, మాలిని, హరి చక్రవర్తి, హిందూజా శశి, ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను రాష్ట్రంలో తిరగనివ్వం

- నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఎన్డీఏ సర్కార్
- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్టూడెంట్ మార్చ్




**మేడిపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** నీట్ పరీక్ష లీక్, నిన్న యుజీసి- ఎన్ఎటి పరీక్ష రద్దు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ఎన్.టి.ఎ పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, ఎన్ టిఎ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై కేంద్ర ఎన్డీఏ సర్కార్ మౌనం వీడాలని లేకపోతే తెలంగాణ లో కేంద్ర మంత్రులను, బీజేపీ ఎంపీ లను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శి శివాజీ నాయక్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించి, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నీట్ విద్యార్థుల పట్ల ఎన్డీఏ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద స్టూడెంట్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఈటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి నీట్ విద్యార్థుల సమస్యలపై వారికి న్యాయం జరిగేలా కేంద్రాన్ని ప్రశ్నించాలని లేనిపక్షంలో వారి ఇండ్ల ముట్టడి తప్పదని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ అరవింద్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సాయి, విద్యాసాగర్ సాయి, చరణ్, శివ, ఆకాష్, వరుణ్, వంశీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బస్ షెల్టర్ నిర్మాణం




**నాచారం, జూన్ 22 (నిఘా న్యూస్):** గత మూడు సంవత్సరాలుగా మల్లాపూర్ డివిజన్లోని అశోక్ నగర్ లోని బస్ స్టాప్ అధ్వాన్నంగా మారి పూర్తిగా కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయింది. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఆర్టీసీ అధికారులకు, అప్పటి బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు అశోక్ నగర్ వాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు అశోక్ నగర్ వాసులు, విద్యార్థులు, ప్రయాణికులు బస్ సెంటర్ లేక ఇబ్బంది పడుతున్న వైనాన్ని అధికార పార్టీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ కు అశోక్ నగర్ వాసులు తమ సమస్యను దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి సొంత నిధులు వెచ్చించి బస్టాప్ ను పునర్నిర్మానం చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలవద్దని తపనతో సొంత నిధులు వెచ్చించి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## సిఎన్ జి.గ్యాస్ ధరలు పెంచిన కేంద్రం



**న్యూఢిల్లీ, జూన్ 22 (నిఘా న్యూస్):** ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలతో బాధపడుతున్న వినియోగదారులకు కేంద్రం షాకిచ్చింది. సి ఎన్ జి ధరలను పెంచింది. కిలోకు రూ.1 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో సీఎన్జీ ధర కిలోకు రూ.74.09 నుంచి రూ.75.09కి పెరిగింది. పెరిగిన ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి.

## షర్మిలను కలిసిన చిత్తూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



**అమరావతి, జూన్ 22 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు షర్మిలను విజయవాడలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం చిత్తూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జగపతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన షర్మిలకు పుష్పగుచ్ఛాన్ని అందించి పలకరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అవలంభించాలసిన విషయాలను ఆమె వివరించారు. ఇందులో నియోజకవర్గ నాయకులు చంద్రకుమార్ (డేవిడ్) తదితరులు హాజరయ్యారు.

## ఈనెల 25న కుప్పం రానున్న బాబు

- కుప్పం బస్ స్టాండ్ వద్ద బహిరంగ సభ
- ఏర్పాట్లను, పరిశీలించిన పోలీసులు



**కుప్పం, జూన్22 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జూన్ 25, 26 న కుప్పం పర్యటన సందర్భముగా ఏర్పాటులను, సభాస్థలాన్ని, భద్రతా ఏర్పాటులను చిత్తూరు జిల్లా ఎస్పీ పరిశీలించారు. కుప్పం బస్ స్టాండ్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను, పి ఇ ఎస్.కాలేజీ ఆవరణలో హెలిపాడ్ స్థలాన్ని, పార్టీ నేతలతో మీటింగ్ జరుగు స్థలం, విఐపి లు ప్రజల వాహన పార్కింగ్ స్థలాల్ని పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ తదితర అంశాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బ్యారికేడ్ల ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక, ప్రజలు లోపలకి వచ్చే పోయే మార్గములు, వి,విఐపి/విఐపి, వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు, హంద్రీ నీవా కాలువ వద్ద భద్రత ఏర్పాటులను పరిశీలించారు. మీటింగ్ ప్లేస్ చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు, ఇతరుల వాహనాలనకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ బి.శ్రీనాథ్, కుప్పం ఇన్స్పెక్టర్, రమణ, ఈశ్వర్ రెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన గొల్ల నరసింహ



**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ శనివారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమితో కలిసి పెట్టిన మేనిఫెస్టో ప్రజా ఉపయోగంగా ఉండడం వలన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఆదరించి గెలిపించారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ వారి మండలాలను పొందుతూ 2029 లో మరల టిడిపిని గెలిపించే విధంగా ముందుకు అడుగులు వేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల పైన కక్ష సాధింపు చర్యలకు పూనుకోకుండా నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం ఇవ్వాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ యాదవ్, మునుస్వామి యాదవ్, ఆనంద యాదవ్, యశ్వంత్ రెడ్డి, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన రాజేశ్వరి



**సికింద్రాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ సికింద్రబాద్ అసెంబ్లీ నియోకవర్గం పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర బొగ్గు గనులు మైనింగ్ శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని బీజేపీ రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రజకులు ఓటు వేసి తనను ఆశీర్వదించారని అన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ ఓ బి సి మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో- కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి. రజక సెల్ కన్వీనర్ కొన్నె సంపత్ ని తెలంగాణా రజక మహిళా సంఘం వ్యవస్థపకురాలు మల్లేశ్వరపు రాజేశ్వరిని పార్టీ శ్రేణులను కిషన్ రెడ్డి అభినందించారు.తన గెలుపుకు కృషి చేసిన వారందరికీ రుణపడి ఉంటానని నియోజకవర్గం ప్రజల ఆశీస్సుల వల్లనే కేంద్ర మంత్రిని అయ్యానని ఎవరి ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## అమర్నాథ్ యాత్రకు పకడ్బందీ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, జూన్ 22 (నిఘా న్యూస్):** ఈనెల 29న ప్రారంభంకానున్న అమర్నాథ్ యాత్రకు సజావుగా సాగేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. యాత్ర ప్రారంభానికి సూచకంగా శనివారం నిర్వహించిన ప్రథమ పూజలో వర్చువల్గా పాల్గొన్న ఆయన అమర్‌నాథ్ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇటీవల జమ్మూకశ్మీర్లో వరుస ఉగ్రదాడుల నేపథ్యంలో యాత్రికుల భద్రత విషయంలో సిబ్బంది పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు.



# ఎన్నికల హామీని విస్మరించిన ఎమ్మెల్యే మల్లన్న



## వార్డు సమస్యల పై కమిషనర్ కు వినతి పత్రం

**మేడ్చల్, జూన్ 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం కిష్టాపూర్ నాలుగో వార్డ్ వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉంది. చినుకు పడితే చాలు రోడ్ అంతా బురద మయంగా మారుతుందని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. నిన్న కురిసిన వర్షానికి రోడ్డు అంతా బురద మయంగా మారి రోడ్డుపై నడిచే పరిస్థితి లేకుండా పోయిందని, ఇటు కౌన్సిలర్ తుడుం గణేష్, అటు ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలవగానే కిష్టాపూర్ లోని నాలుగో వార్డ్ లో రోడ్డును వేయిస్తానని చెప్పిన ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎన్నికల అనంతరం ఈ రోడ్డును పూర్తిగా మర్చిపోయారని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఎన్నికల ముందు సిమెంటు రోడ్డు ఉన్న ఈ రోడ్డును ఎమ్మెల్యే హామీతో ఈ రోడ్డును కూల్చివేసి డ్రైనేజీ వేశారు. అనంతరం ఆ రోడ్డును వదిలేయడంతో మొత్తం బురదగా మారిపోయింది.బి ఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, మంత్రిగా ఉన్న మల్లారెడ్డి ఎమ్మెల్యేగా మారిపోవడం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే మల్లారెడ్డి విస్మరించడంతో సదరు రోడ్డును మరమ్మత్తులు చేయక పోవడంతో బురదమయంగా మారింది. చినుకు పడితే చాలు రోడ్ అంతా చిత్తడిగా మారుతుంది. ఎన్నికల ముందు ఒక మాట గెలిచిన తర్వాత మరో మాట అన్నట్టుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు అక్కడికి కౌన్సిలర్ తుడుం గణేష్ కూడా పట్టించుకోకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారయిందని స్థానికులు వాపోతున్నారు. వర్షం కారణంగా డ్రైనేజీ నిండిపోయి పొంగి పొర్లడం జరుగుతుందని, రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల డ్రైనేజ్ నీరు రోడ్డుపైకి చేరి రోడ్డుపైన నిలిచిపోతుందని ఆరోపిస్తున్నారు. దీనివలన చిన్న పిల్లలు పెద్దవాళ్లు రోడ్డు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిష్టాపూర్ లోని నాలుగో వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ను కోరారు.

# మతం పేరుతో మతోన్మాద పార్టీల రాజకీయం




## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్

**తిరుమలయ పాలెం, జూన్ 22 (నిఘా న్యూస్):** మతం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలన్నీ మతోన్మాద పార్టీలే అని, ఈ మతోన్మాద రాజకీయాలను తిప్పి కొట్టేందుకు ఏ త్యాగానికైనా సిద్ధపడతామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెంలో సిపిఎం పార్టీ మండల స్థాయి శిక్షణ తరగతులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగినాయి. జరిగిన శిక్షణ తరగతుల్లో మతం మతోన్మాదం క్లాసును సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బోధించారు. ఈ దేశంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలు చేస్తున్నాయని,చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించి మెజార్టీ మతోన్మాదానికి పాల్పడుతున్నాయని అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ ఎత్తుగలను తిప్పికొట్టే దానికి కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. స్వతంత్ర పోరాటంలో ఎలాంటి త్యాగాలు చేయని, అసలు పోరాటంలోనే పాల్గొని బిజెపి,ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు దేశభక్తి గురించి మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన అన్నారు. నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులేనని దేశం కోసం ప్రజల కోసం త్యాగాలు చేసింది కమ్యూనిస్టులేనన్నారు. ప్రజల రక్షణ కోసం ఏ త్యాగనికైనా కమ్యూనిస్టులు సిద్ధపడాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ క్లాసులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,సిపిఎం మండల నాయకులు వేగినట్టు వెంకటరావు, పద్మనాభుల సుధాకర్, కొలిచలం స్వామి, నిరుసుల వెంకటేష్, నాగాటి సురేష్, దొండేటి సుగుణమ్మ, దాసరి మహేందర్, యాదగిరి, ప్రసాద్, కొమ్ము వెంకన్న, మద్దినేని శీను, ఉప్పల పుష్పమ, ఉపేందర్ రెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అనంతబాబు అవినీతి అనంతం

- నిబంధనలకు విరుద్ధంగా పదవి
- అర్హత లేని వారికి అధ్యక్ష స్థానం కట్టబెట్టిన వైనం
- బినామీ పేర్లతో కోట్ల రూపాయల దోపిడి
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

**ఎటపాక, జూన్ 22 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో అనంత ఉదయభాస్కర్ తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి చైర్మన్ ఏటువంటి ఎన్నికలు జరుపుకుండా నామినేట్ చేసిందని ఈ పదవి దొడ్డిదారిన నిబంధనలకు విరుద్ధంగా అనంతబాబు చేపట్టారని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆరోపించారు. శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ చైర్మన్గా ఎన్నికైన తర్వాత అనంతబాబు పూర్తిగా అనుకూలమైన అర్హులు కానీ వారిని కనీసం సెంటు పట్టా భూమి లేని వారికి సహకార చట్టానికి విరుద్ధంగా మండల సొసైటీ సహకార సంఘం అధ్యక్షులుగా నామినేట్ చేశారని విమర్శించారు. ఆ సమయంలో మండల సొసైటీకి నామినేట్ చేసిన అధ్యక్షులు చైర్మన్ అనంతబాబు సొసైటీలో కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఎరువులు విత్తనాలతో పాటు ధాన్యం కొనుగోలు విషయంలో అనేక



అక్రమాలకు అనంతబాబు పాల్పడ్డాడని అన్నారు. అంతేకాకుండా రుణాలు పొందిన రైతులు వాస్తవంగా భూమిలేని నిరుపేదలని అనంతబాబే బినామీ పేర్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని తీసుకొని దోచుకున్నారని విమర్శించారు. ఇది ఇలా ఉంటే ధాన్యం నిలువలు చేసేందుకు గోడౌన్ల నిర్మాణంలో చేపట్టారని కానీ ఆయా నిర్మాణాలు నాసిరకంగా చేపట్టారని అవి కూడా ఇంకా పూర్తి కాలేదని కానీ నిర్మాణాలు పూర్తి అవకుండానే బిల్లులు మాత్రం చేశారని చెప్పారు. కనీసం రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉంది కానీ ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో కానీ చేపట్టిన గోడౌన్ల నిర్మాణాలకు నాన్ అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకోలేదంటే అనంతబాబు ఏ విధంగా నిబంధనలను ఆతిక్రమించారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గత వైసిపి హయాంలో అనంతబాబు చేసిన అవినీతిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని అలాగే నాడు నియమించిన మండల సహకార సంఘం కమిటీలపై విచారణ చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో సహకార శాఖ మంత్రిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి అరాచక అనంతబాబు అవినీతిపై ఫిర్యాదు చేయనునట్లు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు వెల్లడించారు.

## అనాధలతో ఆనందాన్ని పంచుకున్న టిడిపి నేతలు



**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాలకు హాజరైన సందర్భంగా అప్పటి వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో కౌరవ సభలో వ్యవహరించిన ఆనాడు కౌరవ సభ నుంచి వెళ్లిన చంద్రబాబు నాయుడు నేడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు గౌరవ సభలో అడుగుపెట్టిన శుభసందర్భంగా టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మిత్రబృందం అనాధలతో ఆనందాన్ని పంచుకున్నారు, శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ పక్కన అనాధలు అందరికీ తన కుటుంబ సభ్యుల భావించి అందరికి స్వీట్లు పంచి, టిఫిన్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లను పంచిపెట్టారు, ఈ సందర్భంగా బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ అదే అసెంబ్లీ సమావేశాలలో చంద్రబాబు నాయుడుని కంటతడి పెట్టించిన జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వం ఆ అసెంబ్లీ సమావేశం గౌరవ సభల అవమానంతో తిరిగి వచ్చేసి నేడు అదే అసెంబ్లీ సమావేశానికి ప్రజలందరూ అత్యధిక మెజారిటీతో అత్యధిక సీట్లు 163 స్థానాలు గెలిపించి గౌరవంగా అసెంబ్లీకి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని పంపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ఆనందాన్ని అందరితో పంచుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంలో పతంజలి యోగ సభ్యులు వారి పిల్లల పుట్టిన రోజు సందర్భంగా అందరికీ చాక్లెట్లు పంచి వారి వద్ద పుట్టిన రోజు ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గోవింద మండలి అధ్యక్షులు చంద్రమౌళి రామారావు ఆర్టిస్ట్ చంద్రబాబు, చిన్నారుల తల్లిదండ్రులు జగన్నాథం కుటుంబ సభ్యులు వేమాలమ్మ తేజశ్రీ రోహిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత డివిజన్‌గా మైలార్‌దేవ్‌పల్లి

### డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**రాజేంద్రనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను గ్రేటర్ హైదరాబాద్‌లోనే చెత్త రహిత డివిజన్‌గా పరిశుభ్రంగా ఉండేలా తీర్చిదిద్దుదామని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సర్కిల్ పరిధి కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం డిఈ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ శానిటేషన్ అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలు విధులు రహదారులు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదే విధంగా విధి నిర్వహనలో అలసత్వం వహించకుండా సమయానికి తమ విధులకు హజరై ప్రతి ఎస్ఎఫ్ఏ తమ పరిధిలో ఎన్ని నివాసాలు,వస్తాయో గుర్తించి ప్రత్యేక చోరవ తీసుకోని ప్రతి ఇంటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించేది లేదన్నారు. డివిజన్ పరిధిలోని మెయిన్ ఏరియాను గుర్తించి డంపింగ్ యార్డు ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు, ముఖ్యంగా ప్రజలు నడుస్తున్న రహదారులపై పేరుకుపోయి ఉన్న చెత్త చెదారాలను ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా ఎప్పటి కప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ఎక్కడ కూడా చేత్త పేరుకు పోవకుండా అన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.చెత్త రిక్షాలను మరికొన్ని అందుబాటులోకి తీసుకువచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ఎలాంటి సమస్యలుఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటికి శాశ్వత పరిస్కారాలు చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం అధికారి డిఈ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సామేష్, ఎస్ఎఫ్ఏ టీమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ ధరల్లో ఎటువంటి మార్పు లేదు

### టీటీడీ ధరలను సవరించిందని జరుగుతున్న ప్రచారం అబద్ధం



**తిరుమల, జూన్ 22(నిఘా న్యూస్):** సోషల్ మీడియాలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది. వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా, నేరుగా, రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం ఉంది. భక్తులు గమనించ గలరు. అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్‌లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారు

● జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ ● ఎంపీపీ శైలజ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి





**పెబ్బేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని పాత సూగురు గ్రామంలో ఎంపీపీ ఆవుల శైలజ కృషితో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం విగ్రహానికి మంత్రి, ఎమ్మెల్యే మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలదండలు వేసి నివాళులుర్పించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీపీ ఆవుల శైలజ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయ నను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలుచే యడంతో తీవ్రలోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర అవకతవకలు జరుగుతున్నాయన్నారు.

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాద ని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారన్నారు. త్వరలోనే సూగురు అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ తట్టుకోలేక... నోరు జారుతున్న ప్రతిపక్షాలు

● వచ్చే నెల నుంచి 31వేల కోట్లతో రుణమాఫీ అమలు

● నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి, జూన్ 22(నిఘా న్యూస్):** పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం,శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మంగ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేద వాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.


# పోకిరిలతో చేతులు కలిపిన ఎస్సై శంకర్

● ప్రేమ జంటను బెదిరించి మూడు లక్షల డిమాండ్

● ఎస్సై శంకర్ ను డిసిపి ఆఫీస్ కు అటాచ్ చేసిన అధికారులు

● నిందితులలో పీర్జాదిగూడ కార్పొరేటర్ తమ్ముడు

● ఉప్పల్ బగాయత్ లో శృతి మించుతున్న పోకిరీల ఆగడాలు



CH. SHANKAR
Sub Inspector of Police

**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ బాగాయత్‌లో శృతి మించితున్న పోకిరిల ఆగడాలు,రాత్రి వేళ బాగాయత్ కు వచ్చే జంటలను బెదిరిస్తున్న పోకిరిలు బ్లాక్మెయిల్ చేసి నిందితులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక జంట నుండి మూడు లక్షలు నిందితులు డిమాండ్ చేశారు. బాధితులు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోకిరిలతో చేతులు కలిపిన సెక్టార్ ఎస్సై శంకర్ కాంప్రమైజ్ కావాలని సూచించారు. బాధితులు ఉన్నతధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం కావాలని కోరారు. పీర్జాదిగూడ కార్పొరేటర్ సోదరుడు అమరేందర్ తో పాటు ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై శంకర్ ను ఉన్నతాధికారులు డీసీపీ ఆఫీస్ కు అటాచ్ చేశారు. ప్రేమ జంటను బ్లాక్ మెయిల్ చేసిన అమరేందర్, నక్కసాయి చరణ్, అబ్బు, మారుతీ నలుగురు నిందితులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓ మహిళపై 15 కుక్కల దాడి

కుక్కలను నియంత్రించలేని జిహెచ్ఎంసి



**పటాన్‌చెరు, జూన్ 22 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో వీధి కుక్కలు ఏ స్థాయిలో రెచ్చిపోతున్నాయనేది తెలిసిన విషయమే. ఈ క్రమంలో తాజాగా మరోసారి వీధి కుక్కలు రెచ్చిపోయాయి. ఒంటరిగా రోడ్డుపై వెళ్తాన్న మహిళపై ఒక్కసారిగా సుమారు 15 కుక్కలు విరుచుకు పడ్డాయి. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. మణికొండలోని చిత్రపురి హిల్స్ వద్ద ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# సవాళ్లను అధిగమించే శక్తి భగవద్గీతలో ఉంది

తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు వేంకటరెడ్డి

**ఆదోని, జూన్ 22 (నిఘా న్యూస్):** ప్రతి మానవుడు జీవితంలో ఎదురయ్యే పెను సవాళ్ళను ఎలా అధిగమించాలో తెలిపి, ధైర్యంగా ముందుకు సాగడానికి అవసరమైన శక్తిని భగవద్గీత మాత్రమే ఇస్తుందని, కష్ట సుఖాలను సంయమనంతో ఎదుర్కొనే శక్తిని పెంచుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, విరూపాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు బైలూరి యోగీశ్ ప్రభు మాట్లాడుతూ ధర్మం నశిస్తే అంతా అశాంతేనని, స్వధర్మాన్ని పాటించడంకంటే మించిన వ్రతం లేదని పిలుపునిచ్చారు. అమ్మ ఒడి కుటీరం ఆశ్రమం నిర్వాహకురాలు మాతా అనంతానందగిరి మాట్లాడుతూ విధర్మీయ శక్తులు పన్నే వలలలో అమాయకపు హిందువులు బలికాకుండా చైతన్య హిందువులు మేలుకోవాలని పిలుపునిచ్చారు. గత నాలుగు రోజుల నుండి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ



ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రహ్లాద యాదవ్, మాజీ సర్పంచ్ జి.హనుమంతప్ప, శ్రీ వారి సేవకులు జి. సత్యనారాయణ, తి.తి.దే.ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి సోమేశ్వర రెడ్డి, గ్రామ పురోహితులు జగదీశ్ శాస్త్రి, ఆనంద్, ఏకల్ అభియాన్ ఉపాధ్యక్షురాలు ఎస్.కె.అరుణ, వి హెచ్ పి. జిల్లా ఉపాధ్యక్షురాలు రాధారెడ్డి, నగర అధ్యక్షురాలు ఆర్.అరుణ మంజుల, పద్మ, భీమ లింగారెడ్డి శ్రీవారి సేవకులు ఆర్ సోమిరెడ్డి సురేష్ భాగ్యలక్ష్మి, లలితారెడ్డి, నాగరత్న, అనంతలక్ష్మి, సరస్వతిపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియాకు విశ్వసనీయత తగ్గలేదు

సంతబొమ్మాళినూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు

పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అట్టాడ క్రాంప్రసాద్



**శ్రీకాకుళం, జూన్ 22 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ నాయకుల తప్పులను ఎత్తిచూపుతూ ఉన్నత నాయకులుగా తీర్చిదిద్దే మీడియా పాత్రకీలకం అని సంతబొమ్మాళి మండలం మాజీ పి.ఏ.సి.ఎస్.అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ అన్నారు.శనివారం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంతబొమ్మాళి మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ధూపాన గౌరీ శంకర్, కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ మీడియాలో వచ్చిన ప్రతికూల వార్తలను విశ్లేషించుకొని చక్కదిద్దుకుంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యమవుతుందంటూ తెలిపారు.సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఏవి నిజం ఏది అబద్ధమో తెలుసుకోలేని పరిస్థితి నేడు ఉందని, అయినప్పటికీ పత్రికల్లో వచ్చే వార్తలు మాత్రం విశ్వసనీయతకు అర్థం పడుతుందని, అందుకే నేటికీ మీడియాకు ఆదరణ తగ్గలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోట రామిరెడ్డి తోపాటు మండల విలేకరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హత్యల పరంపర

ఒకేరోజు ఐదుగురు హత్య

24 గంటలు గడవక ముందే వెలుగు చూసిన మరో హత్య





**హైదరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** హైదరాబాద్ పాత బస్తీలో హత్యలు కలకలం సృష్టిస్తు న్నాయి. రెండు రోజుల క్రితం పాతబస్తులు ఐదుగురు హత్యకు గురయ్యారు. అది మరువక ముందే ఫలక్ నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని నవాబ్‌సాబ్ కుంట, అచ్చి రెడ్డి నగర్‌లో మరో వ్యక్తిని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. ఈ హత్యకు అక్రమ సంబంధమే కారణమని తెలిసింది.ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న జాకీర్ హుస్సేన్‌కు షాహీన్ అనే మహిళతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం ఉంది. ఇటీవల షాహిన్ జాకీర్ హుస్సేన్ ను పట్టించుకోవడం మానేసింది. దీంతో ఆమెపై కోపం పెంచుకున్న జాకీర్ హుస్సేన్ వేధించడం ప్రారంభించాడు. తన సోదరిని ఆటో డ్రైవర్ జాకీర్ హుస్సేన్ వేధిస్తున్నట్లు తెలుసుకున్న ఆమె సోదరుడు షఫీ అతనిపై పగ పెంచుకున్నాడు. పథకం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి జాకీర్‌ను షఫీని ఇంటికి రమ్మని పిలిచి కత్తితో పొడిచి చంపి పారిపోయాడు. హత్య జరిగినట్లు సమాచారం అందుకొన్న ఫలక్ నుమా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలాన్ని సౌత్ జోన్ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్ సందర్శించారు. హత్యకు అక్రమ సంబంధమే కారణమని పోలీసుల విచారణలో తేలింది.

# సీతమ్మ భూముల లీజుతోనే అన్నదానం

పంగులూరు సీతమ్మ రాసిన వీలునామ ప్రకారమే నడుచు కుంటున్నాం

పిఎస్ ఆర్యవైశ్య ధర్మ సత్రం అధ్యక్షులు



**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** ఎం ఆర్ పల్లి లోని పంగులూరు సీతమ్మభూములను లీజుకి ఇచ్చి తద్వారా వచ్చే రాబడితో కొత్త వీధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ధూప దీప నైవేద్యాల కోసం వినియోగించుకునేలా పంగులూరు సీతమ్మ 1926 తరువాత రాసిన వీలునామాను తాము సక్రమంగా అమలుపరుస్తున్నామని పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం అధ్యక్షులు పామిడి సత్యనారాయణ శెట్టి స్పష్టం చేశారు. వారి ధర్మ సత్ర లెటర్ ప్యాడ్ పై ఆనాడు సీతమ్మ రాసిన వీలునామాను అందులోని సారాంశాన్ని చూపుతూ మీడియా ముందు ఆర్యవైశ్యులు మహేష్ , శిరీష, రవి, చంద్రశేఖర్, కాసా రమేష్, ప్రసాద్, మిట్ట ప్రదీప్ తదితరులతో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ శుక్రవారం ఇదే ప్రెస్ క్లబ్ లో తమపై ఆరోపణలు చేసిన తమ కులస్తులు మిట్ట లోకేష్ మాటల్లో వాస్తవాలు లేవని తెలియజేశారు. మిట్ట లోకేష్ తో ఇదే ప్రెస్ క్లబ్ లో వాస్తవాలపై చర్చ గోష్టికి తాము ప్రెస్ క్లబ్ వేదికగా సిద్ధమని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రిజర్వేషన్లు..!

● తమిళనాడులో ఏడు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ప్రభుత్వం

● ప్రభుత్వ పాఠశాలల పిల్లల్లోనే అధిక తెలివితేటలు

● ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**పెద్దపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య ప్రభుత్వ పాఠశాలల పిల్లల్లో క్రమ శిక్షణ, సత్ప్రవర్తనతో పాటు వారికి విలువల ఆధారిత విద్యను అందిస్తున్నామని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లోనే అధిక తెలివి తేటలు ఉంటున్నాయని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన టీచర్లు విజయలక్ష్మి, సమత, భారతిలతో కలిసి పాఠశాలలో బడిబాట సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతోపాటు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ముద్రించిన పాఠ్యపుస్తకాలు, ఇంటి వద్ద పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలు పూర్తి చేయుటకు వర్క్ బుక్కులు, నోట్ బుక్కులు, ఇతర స్టడీ మెటీరియల్ ఏడాదికి రెండు జతల స్కూలు యూనిఫామ్స్, ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పిల్లలు వ్యాధుల బారిన పడకుండా పౌష్టికాహారంలో భాగంగా ప్రతి రోజూ ఉదయం పాఠశాల పిల్లలకు రాగులు, బెల్లం పౌడర్ కలిపి తయారు చేసిన రాగిజావ, పూరి, ఉప్మా, ఇడ్లి, వడ, అటుకుల ఫ్రై, గుడాలు, పులిహోర, కిచిడి వంటివి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా పిల్లలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనంలో పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, వారానికి మూడు కోడి గుడ్లు, సన్నబియ్యంతో రుచి, శుచి కరమైన భోజనంతో పాటు మినరల్ వాటర్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించామని, పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వాహణతో పాటు వాటిని అందంగా, ఆకర్షణీయంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసినట్లు ఆయన వివరించారు. పిల్లల తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల మోజులో పడి, ఎండనక, వాననక కష్టపడి సంపాదించిన డబ్బును ఫీజుల రూపేణా వృధా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఏడు శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు కానుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివిన పిల్లల తల్లిదండ్రులను లక్షాధికారులుగా పరిగణించి, వారి రేషన్ కార్డు తీసివేయడమే కాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ఉచిత పథకాలన్ని రద్దు చేసే అవకాశముందని ఆయన తెలిపారు. ఫీజుల కోసం కొందరు అప్పులు చేసి ఆర్థికంగా క్రుంగిపోతున్నారని, తమ పిల్లల్ని ఉచిత నాణ్యమైన విద్యానందించే ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి పాఠశాలలో స్టేషనరీ పుస్తకాల సీజ్

● ఒకటవ తరగతికి 3700రూపాయల పుస్తకాలు

● విద్య హక్కు చట్టం అమలు చేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు





**వలిగొండ, జూన్ 22(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక మాంటిస్సోరి ప్రైవేట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు అమ్మకాలు జరుగుతుండడంతో వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పుస్తకాలు తీసుకొని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యా అనేది వ్యాపారంగా మలుచుకొని అంగట్లో సరుకుల్లా మాదిరిగా ఇష్టానుసారమైన ధరలతో పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఎక్కడ స్టేషనరీ పుస్తకాల అమ్మకాలు చేయొద్దని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఏమాత్రం ప్రభుత్వ నియమాలు నిబంధనలు పాటించకుండా పుస్తకాలతో బ్యాగులతో పాటు వేలకు వేలు దోచుకుంటున్నారన్నారు. పేద మధ్యతరగతి తల్లిదండ్రులను వారి పిల్లలకు పుస్తకాలు కొనుగోలు చేయాలంటే అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఒకటవ తరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాలకు 3700 రూపాయలు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి వేలకు వేలు ఫీజులు కట్టాలంటే పేద మధ్యతరగతి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మండల విద్యాధికారి వచ్చి ఏదైతే ఈ స్టేషనరీ బుక్కులు ఉన్నాయో సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే మండల విద్యాధికారి స్పందించి వారి బృందంతో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ కార్యదర్శి సాయి వినయ్ , చంద్రశేఖర్, పవన్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com